విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ తక్షణం చేపట్టాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ ని వెంటనే చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యు.నాగరాజు, ఎస్.శ్రీను డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగవేతకే స్పాట్ అడ్మిషన్ల నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ఎంసెట్ కౌన్సెలింగ్ కూడా అలవాటైన రివర్స్ పద్ధతిలో చేస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరం చేయవద్దని కోరారు. రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ మేనమామ మనని చెప్పే ముఖ్యమంత్రి జగన్ కనీసం తండ్రి మనసుతో ఆలో చించిం చాలన్నారు. మంచి బ్రాంచిలో ఇంజనీరింగ్ చేయాలనే కలలు కల్లలు కావడంతో పిల్లలు చేతులు కోసుకుంటూ రక్తాలతో రాస్తున్న లేఖలు చూసైనా ముఖ్యమంత్రి మనసు కరగదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. 3వ విడత కౌన్సెలింగ్‌లో తమకి దగ్గరలో కోరుకున్న బ్రాంచి వస్తుందని నిరీక్షిస్తున్న వేలమంది విద్యార్థులు, ప్రభుత్వ రివర్స్ దెబ్బకి తల్లితండ్రులకి ముఖం చూపించలేక ఆత్మహత్యాయత్నాలకి పాల్పడుతున్నారని అన్నారు. దూరప్రాంత కాలేజీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు 3వ విడత కౌన్సెలింగ్ కోసం నిరీక్షిస్తుంటే.. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించడం తీరని అన్యాయం చేయడమేనని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకి హామీ ఇచ్చి మరీ మోసగి ంచారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రతీ ఏటా మూడు విడతల కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించక్కర్లేదని, కౌన్సెలింగ్ సీట్లయితే చెల్లించాల్సి వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా 3వ విడత కౌన్సెలింగ్‌ని రద్దు చేయడం అన్యాయమని అన్నారు. 3వ విడత కౌన్సెలింగ్ కోసం ఎదురు చూస్తున్న 13 వేలమంది విద్యార్థులు ప్రభుత్వానికి, విద్యా మంత్రికి, ఉన్నత విద్యామండలికి, అధికారులకి చేసుకున్న వినతులు కనీసం ఎందుకు పరిగణనలోకి తీసుకోవడంలేదో చెప్పాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, వారి తల్లిదండ్రుల ఆందోళనని దృష్టిలో పెట్టుకుని తక్షణమే 3వ విడత కౌన్సెలింగ్ చేపట్టాలి కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా సమితి సభ్యులు శేఖర్, భరత్, హేమంత్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజలకు వరం..జగనన్న ఆరోగ్య సురక్ష

డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

విశాలాంధ్ర - కె.కోటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో వరమని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పిలుపు నిచ్చారు. ఈ మండలం గుండుపాలెం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న పని తీరును పరిశీ లించారు . ప్రతి ఇంటికి వాలంటీర్లు వెళ్లి సర్వే చేసి అరోగ్య వివరాలు నమోదు చేసుకుని వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా 105 రకాల మందులు అందజేస్తున్నారని, 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నారని, పేదల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో శ్రద్ధ ఉందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సర్పంచ్ నాగ విజయలక్ష్మి, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో మేలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా కమిటీ సభ్యురాలు, 27 వ వార్డు ఇన్చార్జ్ కొణతాల వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాల వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య పరీక్షలు అందుతున్నాయని తద్వారా ప్రజల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ,అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

వికలాంగులకు కష్టాలు తప్పడం లేదు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దర్శనానికి వచ్చే వికలాంగులకు కష్టాలు తప్పడం లేదు. 2016, మార్చిలో సింహగిరిపై వికలాంగులు, వృద్ధుల్ని సింహగిరి బస్టాండు నుంచి రాజగోపురం వరకు తీసుకెళ్లేందుకు ఆంధ్రా బ్యాంకు అధికారులు రూ.5 లక్షలు ఖర్చు చేసి దేవస్థానానికి బ్యాటరీ కారు సమర్పించారు. ఆకారు సరైన నిర్వహణ లేక మూలను చేర్చి ఎందుకు పనికి రాని వస్తువు అయ్యింది. ఇక 2019 లో స్వామివారి నిజరూప దర్శనం చేసుకునేందుకు వృద్ధులు, వికలాంగులకు ఆరు బ్యాటరీ కార్లు తెచ్చారు. అవి కూడా అదేవిధంగా ఆముల ఈ మూల తిరిగి పనికిరాని వస్తువుల బహిరంగ వేలం కు వెళ్లాయి. ఇటీవికాలంలో సుమారు మూడు నెలల క్రితం హైదరబాద్ కు చెందిన ఓ దాత వికలాంగుల కోసం 10 విల్ చైర్ లు విరాళంగా దేవస్థానం అందజేశారు. అవి ఎండా, వానకు సరైన రక్షణ, నిర్వహణ లేక కొన్ని విల్ చైర్ లకు చక్రాలు, మరికొన్ని వాటికి ఫెడల్ లు, టైర్లు(గాలి అవసరం లేని) మూలకు చేరాయి. ప్రస్తతానికైతే ఒక్క విల్ చైర్ మాత్రమే వింకలాంగులకు సౌకర్యం ఉంది. వాటి నిర్వహణ బాధ్యత ఎవరిది దాతదా లేదా దేవస్థానం వారిద అని భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

భారీ బహిరంగ సభ భాధ్యత మీదే

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేపు ఉదయం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఆదారి ఆనందకుమార్ ఆధ్వర్యంలో వై.సి.పి.పార్టీకి, ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా గృహసారధులకు, వలంటీర్లకు, పొదుపు సంఘాల అధ్యక్షులకు, ఆర్.పి.లకు సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడు జిల్లాల అధ్యక్షులు వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు..ఈ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించడంలో, అభివృద్ధి చేయడములో ఆదారి ఆనంద కుమార్ ముందుంటారని అన్నారు..అందువలన రేపు రాబోయే ఎన్నికల్లో ఇటువంటి నాయకుడిని పశ్చిమకు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని,తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి. అప్పలస్వామి నాయుడు, చుక్క పైడిరాజు రెడ్డి, బండారు నాగేశ్వరరావు, బండి దుర్గేష్, ఊటపల్లి గోవిందు, గంగరాజు, జీవి రమణ, దానియేలు, కంపర రామకృష్ణ, కడిమి రామకృష్ణ, వైట్ రాజు, వెంకట్, రాజు, కడితి రాజు, సురేష్, మనోహర్ ఆర్పీలు, కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మానవహారం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : నారా చంద్ర బాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా పెదగంట్యాడ కూడలి వద్ద మానవ హారం చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పెదగంట్యాడ కూడలి వద్ద మానవ హారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీ భాయ్, విశాఖ టిడిపి ఉపా ధ్యక్షులు పులి రమణా రెడ్డి, విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు, 75వ వార్డు అధ్యక్షా, కార్యదర్శులు, నమ్మి అప్పారావు, పెరుమాళ్, రాష్ట్ర సెల్ నాయకులు ములకలపల్లి పెంటయ్య, పెద్దాడ సోమి నాయుడు, వార్డు నాయకులు అండి బోయిన రామునాయుడు, బొంగు రాజు, మొల్లి రమణ, నాగ రాజు, ఏళ్ళంకి రమణ, పెద్దాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పోలీస్ అమరవీరుల దినోత్సవంలో మంత్రి విడుదల రజిని

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : శాంతి భద్రతలు పరిరక్షణలో నిత్యం శ్రమిస్తున్న పోలీసులు సేవలు మరువ లేనివని, విధి నిర్వహణలో వారి మరణం, త్యాగం వెలకట్టలేనివని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి విడుదల రజిని అన్నారు. శనివారం నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్, ఆధ్వర్యంలో బీచ్ రోడ్ పోలీసు అమం వీరులు స్మృతి స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా మంత్రి శ్రీమతి విడదల రజిని, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, నగర మేయర్ గొల్లాన్ హరి వెంకట కుమారి అక్టోబరు 21 పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని బీచ్ రోడ్ నందు గల అమర పోలీసు వీరుల స్మృతి స్థూపం వద్ద అమరులైన పోలీసులకు నివాళి అర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథి గా హాజరై , గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అమరవీరుల ను స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. త్యాగ వీరుల కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సత్కరించారు. విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన పలువురు పోలీస్ అధికారులను ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి కమీషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, ఎం.పి, జివిఎల్ నరసింహారావు ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సి లూ, నేవీ అధి కారులు, నగర పోలీసు అధికారులు సిబ్బంది, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు ఈ స్మృతి పరేడ్ లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

కేంద్ర కారాగారంలో శంకర్ ఫౌండేషన్ ఉచిత నేత్రవైద్య శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : సమాజ సేవలో భాగంగా జీవీఎంసి 93వ వార్డు, నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సిబ్బంది విశాఖపట్నం కేంద్ర కారాగారంలోని ఖైదీలకు ఉచిత నేత్రవైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని కేంద్ర కారాగార సూపరిండెంట్ కిశోరె కుమార్ ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను, ప్రజల్లో అంధత్వ నివారణకు చేస్తున్న కృషిని కిశోర్ కుమార్ కొనియాడారు. శంకర్ ఫౌండేషన్ నుండి డాక్టర్ శక్తీ సర్వరణ్ నేతృత్వములో రత్నంరాజు, లంక శ్రీనివాసు ఉచిత నేత్రవైద్య శిభిరాన్ని నిర్వహించారు. 270 మంది ఖైదీలకు కంటి పరీక్షలు నిర్వహించి, 142 మందికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణి చేసారు. కేంద్ర కారాగారం తరపున అసిస్టెంట్ సూపరిండెంట్ అఫ్ పోలీస్ వెంకటేశ్వరులు, ఇతర అధికారులు ఉచిత నేత్రవైద్య శిభిరంలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షి శిబిరాలతో మేలు

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని చేపట్టారని నగర మేయర్ హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె 4వ జోన్ 29 వ వార్డు పరిధిలోని దండు బజార్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కార్పొరేటర్ ఉరుకూటి నారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ వైద్య పథకం ప్రవేశపెట్టి సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారి వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందిస్తుందని తెలిపారు. 45 రోజులు పాటు సాగే ఈ కార్యక్రమానికి ప్రతి పేదవాడు వైద్యం చేయించుకోవాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షిత పథకం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు వైద్యం అందుతుందని ఆయన తెలిపారు. గత కొద్ది రోజులుగా సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారి అందరిని ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులచే వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎస్.భవాని, సంధ్య, అరుణ కుమారి, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ వైద్యులు, వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో టీడీపీ సమావేశంలో పాల్గొన్న నాయకులు

విశాలాంధ్ర - రాంబిల్లి : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన రాష్ట్ర జనరల్ బాడీ మీటింగ్ కి అనకాపల్లి జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, రంగ నాయకులు పాల్గొన్నారు.

గెడ్డను రక్షించమని గ్రామస్తులు ఆందోళన

విశాలాంధ్ర - భీమిలి : భీమునిపట్నం మండలం రేఖవాణి పాలెం పంచాయితీలో సర్వే నెంబర్ 3/2 లో ఉన్న భూమి అనుకోని గెడ్డ 20 అడుగులు ఉండేదని దానిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చుట్టుపక్కల భూమిలు కోని గెడ్డ కప్పి గ్రావెల్ రోడ్డు వేసుకున్నారని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆందోళన చేశారు.ప్రభుత్వ రికార్డుల ప్రకారం గెడ్డ వాగే అని ఉండడంతో గతంలో ఎమ్మార్వో చెప్పారని బుడప్పున. వెంకటరమణ,పూతి. రవికుమార్, కోనంగి. ఎల్లజీ, పూతి రాజుబాబు అన్నారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ... వర్షా కాలంలో నీరు, మామూలు సమయంలో మురికి నీరు గెడ్డ ను కప్పడం వల్ల ఎటు వెళ్లక ఇళ్లలో నే ఉన్నటుందని దయచేసి మా గ్రామస్తుల సమస్యల పై ఎమ్మార్వో, ఆర్డీవో, స్పందించి గెడ్డ ను కబ్జా చేసిన వారు పై చర్య తీసుకోవాలని కోరారు. మురికి నీరు వెళ్లే గెడ్డను కాపాడమన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో తిమ్మాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అయిన తిమ్మాపురం గ్రామంలో శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై రెవెన్యూ ఉక్కు పాదం

విశాలాంధ్ర - అనందపురం : మండల పరిధిలో స్థానిక రెవెన్యూ కార్యాలయం దగ్గరలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. శనివారం మండల తాసిల్దార్ లోకవరపు రామారావు ఆదేశాల మేరకు వీఆర్వోలు అప్పలరాజు, పురుషోత్తం ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను జెసిబి తో తొలగించారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ విజయవాడలో జరగనుందని, ఈ సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవు తారని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం తెలిపారు. ఈ మేరకు ఆయన పాడేరులో సీపీఎం జిల్లా సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని, కాఫీ రైతుల బకాయిలు, ఉపాధి హామీ, రోడ్డు, రవాణా సౌకర్యాలు లేక ఇప్పటికీ గిరిజనులు డోలిమోతతో ఆసుపత్రికి చేరుతున్నారని అన్నారు. జగన్నన్న సురక్ష పేరుతో ప్రచారం తప్ప గిరిజనులకు వైద్యం అందటం లేదని, గిరిజన అభివృద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి అనేక ద్రోహం చేసిన బీజేపీని టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు వంత పాడటం మానేసి రాష్ట్రం హక్కుల కోసం బీజేపీని నిలదీయాలనీ, లేకపోతే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తిరగబడతారని, వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ప్రజలు ఒడిస్తారని అన్నారు. అక్టోబరు 3వ వారంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుండి మూడు జాతాలు షెడ్యూలు అక్టోబరు 30న గిరిజన ప్రాంతాలను కలుపుతూ బయలుదేరే జాతా సీతంపేటలో ప్రారంభమవుతుందని తెలిపారు. అదే రోజున కర్నూలు జిల్లా ఆదోనిలో మరోజాతా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు తదితర వెనుకబడిన ప్రాంతాలను కలుపుతూ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నవంబరు 2న ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రాంతాలను కలుపుతూ 3వ జాతా శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభ మవుతుందని వివరించారు. ఈ మూడు జాతాల ముగింపు సందర్భంగా నవంబరు 15న విజయవాడలో బసవపున్నయ్య స్టేడియంలో భారీ బహిరంగ సభ జరగనుందని వివరించారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజారక్షణ భేరి జాతాలు, బహిరంగ సభకు ప్రజలు పెద్దయెత్తున గిరిజన ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, నాయకులు బోనంగి చిన్నయ్య పడల్, పోతురాజు, సుందర్ రావు, లక్కు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : విధి నిర్వహణలో శాంతి భద్రతలు పరిరక్షణ కొరకు అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రతీ ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పటాన్శెట్టి పిలుపు నిచ్చారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి వ్యక్తపరుస్తూ, పోలీసు కుటుం బాలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్ష ణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959న చైనాతో మన సరి హద్దును రక్షించే క్రమంలో ప్రాణాల ర్పించిన 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించు కుంటూ, వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల సం స్మరణ దినం స్మృత్యార్థం జరుపుకుంటున్న మన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 188 మంది, మన రాష్ట్రంలో ఒకరు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, రక్తధాన శిబిరాలు నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను, సేవలను తెలియజే స్తామన్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పలు చర్యలు చేపట్టడం జరిగింది అని తెలి పారు. అమరులైన పోలీసుల త్యాగాలు మరువ లేనివని, పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సంద ర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల స్మృతి స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, గౌరవ వందనం చేసి, పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ రోజు అనగా అక్టోబర్ 21 నుండి 31 రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమర వీరుల త్యాగాలు గుర్తు చేసు కుంటూ ప్రజల్లోనికి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు. అమరులైన పోలీసు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలిసుకున్నారు. సిపిఐ మావోయిస్టులతో అనునిత్యం పోరాడి ప్రజలకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉమ్మడి విశాఖ పట్నం రూరల్ జిల్లాలో వీరమరణం పొందిన 27 మంది పోలీసులకు (1983 నుండి 2017 మధ్య చనిపోయిన), దేశ వ్యాప్తంగా ఈ సంవత్సర కాలంలో 188 మంది మరియు మన రాష్ట్రంలో ఒకరు అమరులైన పోలీసుల పేర్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్ చదివగా, ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది అందరూ శ్రద్ధాంజలి ఘటించారు.

డాక్టర్లను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఉన్నతంగా ఆలోచించి అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసి వారు పూర్తి ఆరోగ్యంగా ఉండాలని ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో యలమంచిలిలో గల ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు తమ వంతు సహకారాన్ని అందించి ప్రజలకు వైద్యం అందించి నందుకు శనివారం సాయంత్రం యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.కొండల రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా,పట్టణ ప్రణాళికా అధికారి శ్రీలక్ష్మిలతో కలిసి బహు మతులు అందజేసి డాక్టర్లను అభినందించారు.

స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పరవాడ : జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెంలో జీవీఎంసీ నిధులతో తలపెట్టిన రెండు స్మశాన వాటికల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం శంకుస్థాన చేసారు. స్థానిక ఎస్సీకాలనీ సమీపంలో గల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రూ.91.90లక్షలు, ఏలేరు కెనాల్ పక్క నున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు 99.25 లక్షలు కేటాయించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ నిధులతో ప్రహారీ, షెడ్లు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, ఈఈ ప్రసాద్‌బాబు, ఎఈ వెంకటలక్ష్మి, నాయకులు అప్పికొండ మహాలక్ష్మినాయుడు, సుందరపు అప్పారావు, కర్రి నర్సింగరావు, కరణం కోటేశ్వరరావు, యలమర్తి వెంకటరావు, దిగుమర్తి కాశీరావు, దాసరి అప్పారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

నామవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని నామవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా సుమారు 500 మందికి పరీక్షలు నిర్వ హించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఇసరపు తాతారావు, చేపల తాతాజి, పల్యాల లచ్చబాబు, దేవవరపు రాజేష్‌ఖన్నా, సుందరలత, పక్కుర్తి లోవకుమార్, గదుల లోవరాజు, ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓపీఆర్‌డి చంద్రశేఖర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైకాలజీలో కాగ్నిటివ్ డిజిటల్ థెరఫీ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో అధునాతన కాగ్నిటివ్ డిజిటల్ థెరఫీ కేంద్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. శనివారం ఉదయం విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాగ్నిటివ్ థెరఫి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్రం ప్రత్యేకతలను, ప్రజలకు, విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్‌ను విద్యార్థినితో ప్రారంభింప చేసారు. అనంతరం విభాగాలో ప్రయోగశాలను తనిఖీ చేశారు. అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. తరగతిగదులు, సమావేశ మందిరం, ప్రయోగశాలలు ఆధునీకరించిన విధానాన్ని గమనించి, పలు సూచనలు చేశారు. విభాగా ధిపతి ఆచార్య ఎం.వి.ఆర్. రాజు మాట్లాడుతూ వ్యక్తిలో మానసిక సమస్యను గుర్తించడం, డిప్రెషన్, ఒత్తిడి స్థాయిలు, పింగ్జయిటీ, ఎమోషన్స్ వంటివి కాగ్నిటివ్ డిజిటల్ థెరఫీ సహాయంతో గుర్తించడం సాధ్యపడుతుందన్నారు. వీటితో పాటు విభా గంలో ఆల్కహాల్ ఎవర్షన్ థెరఫి (మద్యం మాన్పించే విధానం), న్యూరో ఫిజిలాజికల్ ల్యాబ్ పని చేస్తున్న విధానాలను వివరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: VISAKHAPATNAM
DISPUTE No.01 of 2023
Between:
M/s. Usha Bala Chits Private Limited, Rep.by its Foreman/Assistant Manager (Legal) Sri Dhavaleswarapu Venkata Siva Prasad, S/o. late Subba Rao ...Disputant
And
Sri Veerabomma Suresh Kumar and another ...Opponents
NOTICE
To,
Opponent No.2:
Sri M. Srinivasa Rao, S/o. Sri Prasad Rao, D.No.20-1/153, Ganesh Nagar, Gopalapatnam, Visakhapatnam.
Take notice that, the above named disputant has instituted the above Dispute against you and another for recovery of the disputed claim is **Rs.1,46,309/-** (Rupees one lakh forty six thousand three hundred and nine only). You are hereby summoned to appear before the Deputy Registrar of Chits/Arbitrator, 6th Floor, Udyogabhavan, VMRDA Complex (VUDA), Siripuram Junction, Visakhapatnam in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **02-11-2023** at **11:00 A.M.** In default of your appearance on that day the Dispute will be heard and determined in your absence basing on the material available with the Deputy Registrar of Chits/Arbitrator
U.S.V. PRASAD & P. SUKUMAR RAO
Advocates, Visakhapatnam.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: VISAKHAPATNAM
DISPUTE No.278 of 2022
Between:
M/s. Usha Bala Chits Private Limited, Rep. by its Foreman/Assistant Manager (Legal) Sri Dhavaleswarapu Venkata Siva Prasad, S/o. late Subba Rao ...Disputant
And
Sri Pokala Chandra Sekhar & 2 others ...Opponents
NOTICE
To,
Opponent No.1: Sri Pokala Chandra Sekhar, S/o. Chinna Rao, D.No.7-231/1, Near Santhoshimatha Temple, Naidu Thota, Visakhapatnam-47
Opponent No.2: Sri Rajana Venkateswara Rao, S/o.Sri Jagannadha Rao, D.No.7-357/16-2, Venkata Sai Nagar, Vepagunta, Visakhapatnam-047.
Opponent No.3: Sri Pokala Ramana, S/o. Late Appala Suri, H.No.355/B, Wireless Colony, DRM Office, Dondaparthy, Visakhapatnam
Take notice that, the above named disputant has instituted the above Dispute against you and others for recovery of the disputed claim is **Rs.1,61,846/-** (Rupees one lakh sixty one thousand eight hundred and forty six only). You are hereby summoned to appear before the Deputy Registrar of Chits/Arbitrator, 6th Floor, Udyogabhavan, VMRDA Complex (VUDA), Siripuram Junction, Visakhapatnam in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **02-11-2023** at **11:00 A.M.** In default of your appearance on that day the Dispute will be heard and determined in your absence basing on the material available with the Deputy Registrar of Chits/Arbitrator
U.S.V. PRASAD & P. SUKUMAR RAO
Advocates, Visakhapatnam.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: VISAKHAPATNAM
DISPUTE No.02 of 2023
Between:
M/s. Usha Bala Chits Private Limited, Rep. by its Foreman/Assistant Manager (Legal) Sri Dhavaleswarapu Venkata Siva Prasad, S/o. late Subba Rao ...Disputant
And
Sri Kona Santhosh Kumar and 2 others ...Opponents
NOTICE
To,
Opponent No.1: Sri Kona Santhosh Kumar, S/o. Sri Narayana Rao, D.No. 13-1/1, Main Road, Naidu thota, Vepagunta, Visakhapatnam.
Opponent No.2:Sri Kona Prakasa Rao, S/o. Sri Narayana Rao, #8-1/1, Beside SBI ATM, Naiduthota, Visakhapatnam.
Opponent No.3: Sri Kotni Naga Raju, S/o. Sri Rambabu, D.No.10-14/3, Old Village, Chinna Mushidiwada, Near Pydithallamma Temple, Visakhapatnam
Take notice that, the above named disputant has instituted the above Dispute against you and others for recovery of the disputed claim is **Rs.1,26,130/-** (Rupees one lakh twenty six thousand one hundred and thirty only). You are hereby summoned to appear before the Deputy Registrar of Chits/Arbitrator, 6th Floor, Udyogabhavan, VMRDA Complex (VUDA), Siripuram Junction, Visakhapatnam in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **02-11-2023** at **11:00 A.M.** In default of your appearance on that day the Dispute will be heard and determined in your absence basing on the material available with the Deputy Registrar of Chits/Arbitrator.
U.S.V. PRASAD & P. SUKUMAR RAO
Advocates, Visakhapatnam.

అరసవిల్లి నుంచి బస్సు యాత్ర ప్రారంభించాలి

నారా భువనేశ్వరికి మరియు నందమూరి రామకృష్ణకి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర – విశాఖ కల్చరల్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టబోయే బస్సు యాత్రను ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించాలని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం రాజ మండ్రిలో ఆయన నారా భువనేశ్వరిని మరియు నందమూరి రామకృష్ణని కలుసు కొని చంద్రబాబు నాయుడు అరెస్టు, తదనంతర పరిస్థితులపై చర్చించారు. చంద్రబాబు నాయుడు భద్రత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని.. మిలిటరీ హాస్పిటల్ లో చికిత్స అందించాలని రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించినట్టు భువనేశ్వరికి రామ్ తెలిపారు. ఇదే క్రమంలో నారా భువ నేశ్వరి చేపట్టబోయే బస్సు యాత్రను ఉత్తరాంధ్రలోని అరసవిల్లి సూర్య దేవాలయం వద్ద నుంచి ప్రారంభిస్తే బస్సు యాత్ర జైత్రయాత్రగా కొనసాగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి 43 రోజులు గడుస్తున్నా ఇంతవరకు అతని వ్యతిరేకంగా ప్రభుత్వం ఒక సాక్ష్యం కూడా చూపలే కపోయింది అన్నారు. చంద్రబాబు నాయుడుకి న్యాయం ఆలస్యం అవు తుండడం పట్ల అతని రక్షణ కోసం ప్రజలలో ఆందోళన పెరుగుతోందన్నారు. ఈ పరిస్థితి మరికొద్ది రోజులు ఇలాగే కొనసాగితే రాజమండ్రి కేంద్ర కారాగారం చుట్టూ ప్రజలే రక్షణ వలయంగా ఏర్పడ తారన్నారు. రాష్ట్రానికి ప్రస్తుత పరిస్థి తులలో వైయస్ జగన్మోహన్ రెడ్డి కన్నా నారా చంద్రబాబు నాయుడు అవసరం ఎక్కువగా ఉందన్నారు. ఈ క్రమంలోనే తెలుగు శక్తి నిరంతరం న్యాయం కోసం పోరాటం చేస్తుందన్నారు. ' ఈ పోరాటం నాకోసం... నీకోసం కాదు.. తెలుగుజాతి భవిష్యత్తు కోసం ' అని రామ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళలు 30 వేల మంది అదృశమై నప్పటికీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో చలనం లేదని ఆరోపించారు. మరోవైపు మంత్రులకు తమ శాఖలపైనే పట్టులేదని, కేవలం జగన్ భజన చేసేసరికి పుణ్య కాలం గడిచిపోతుందని విమ ర్శించారు. మంత్రి గుడివాడ అమర్ వైఖరి మరీ దారుణంగా ఉందన్నారు. చంద్ర బాబు నాయుడుతో పాటు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు పురం దేశ్వరి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను నాన్ రెసిడెంట్ ఆంధ్రా అని ఎలా సంబోధిస్తారని రామ్ ప్రశ్నించారు. ఏది ఏమైనప్పటికీ ఎన్ని ఆటంకాలు వచ్చినా.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని రామ్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కుట్టా కార్తీక్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, బోడేపూడి దొరబాబు విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి, ఉప్పాడ శేఖర్, కోలా సాయి దినేశ్, నాగుల అప్పలరాజు, పప్పు రాజు, జుత్తిగ కుమార్ చిట్టూరి ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 18 నుంచి లెజెండ్స్ లీగ్ క్రికెట్ 2023 ప్రారంభం

విశాలాంధ్ర – విశాఖ సిటీ : నవంబర్ 18 నుండి డిసెంబర్ 9, 2023 వరకు భారతదేశంలోని ఐదు నగరాల్లో జరగనున్న 2023 సీజన్ కోసం లెజెండ్స్ లీగ్ క్రికెట్ పూర్తి షెడ్యూల్ మరియు మ్యాచ్‌లను శనివారం ప్రకటించింది. ఈ ఉత్తేజకరమైన ఫిక్చర్ ప్రకటనతో పాటు, లెజెండ్స్ లీగ్ క్రికెట్ పేటీఎం, పేటీఎం ఇన్‌సైడర్‌లను ఎల్ ఎల్ సి 2023 కోసం ప్రత్యేకమైన టికెటింగ్ భాగస్వామిగా ప్రకటించింది. టోర్నమెంట్ టిక్కెట్లు త్వరలో పేటీఎం, పేటియం ఇన్‌సైడర్‌లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి, ఈ ఉత్కంఠభరితమైన సీజన్ క్రికెట్ కోసం అభిమానులు తమ సీట్లను భద్రపరచుకునే అవకాశాన్ని అందిస్తుంది. ఈ సంవత్సరం లెజెండ్స్ లీగ్ క్రికెట్ ఆరు జట్ల టోర్నమెంట్ భారతదేశంలోని ఐదు నగరాల్లో ఆడబడుతుంది - రాంచీ, డెహ్రాడూన్, జమ్మూ, వైజాగ్ సూరత్ లో జరగనున్నాయి ఎల్ ఎల్ సి 2023 ప్రారంభ మ్యాచ్ నవంబర్ 18న రాంచీలో ప్రారంభం కానుంది,

ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర – యస్. రాయవరం : మండలంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అడ్డురోడ్డు లో శాంతి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సిఐ అప్పన్న, ఎస్సై పొన్నాడ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాల పై అవగాహన

విశాలాంధ్ర – హుకుంపేట : మారుమూల ప్రాంత విద్యార్థులకు నైతిక విలువలతో పాటు స్కిల్ డెవలప్మెంట్ ఆరోగ్య సూత్రాల పై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు ఇస్తామని వర్క్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఫౌండర్ తెలగంజి సాల్మ న్ తెలిపారు. శనివారం హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ కంబిడి పుట్టు గ్రామంలో మూడు రోజులుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు నైతిక విలువలు, విద్యార్థులలో దాగివున్న నైపుణ్య అభివృద్ధి పర చడం అలాగే ఆరోగ్య సూత్రాలు పాటించేటట్టు, విద్యార్థులలో నైపు ణ్యవంతమైన క్రీడాకారులుగా తయారు చేయడం కోసం క్రీడలపై వారికి మక్కువ కలిగేటట్టు నేర్పి స్తున్నామన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి మొస్య సుజాత సాల్మన్ ముఖ్య అతిథిగా హాజరై 150 మందికి బట్టలు బూట్లు పెన్న పుస్తకాలు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుండి తిమోతి దంపతులు సిస్టర్స్ మిల్కీ, మంజుల శ్రీనాథ్, బ్రదర్ సలీం రాజ్ దంపతులు, పాస్టర్ అబ్రహం ఇమ్మనుయెల్ సల్మాన్ మహేష్, థామస్ పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర – మల్కాపురం : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం మల్కాపురం సీఐ జీ.డి. బాబు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఏరియాలో ర్యాలీ నిర్వహించటం జరిగింద ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మల్కాపురం ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా

విశాలాంధ్ర – హుకుంపేట : పేదవాడి ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష పెద్ద భరోసా అని ఎంపీపీ కూడా రాజు బాబు, జేడ్పిటిసి రేగం మత్స్య లింగం అన్నారు. మండలం లో గూడ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్య క్రమంలో ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రికి రానటువంటి ఆలో చన మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రావడం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఆర్థిక బాధలతో అల్లాడు తున్న పేదప్రజల ఇల్లా వద్దకే వైద్య సహాయం వెళ్లడం వారికి పెద్ద భరో సాగా మారిందన్నారు. ఈ పథకం ద్వారా ఎంతటి జబ్బుకైనా అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించి వారిని పూర్తి ఆరోగ్య వంతులుగా తయారు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందని తెలిపారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఈ జగనన్న ఆరోగ్య సురక్ష క్రమానికి పేద ప్రజలు తండోపతండాలుగా వచ్చి వైది సహా యం పొందుతున్నారని పేర్కొన్నా రు. ప్రతి పేదవాడు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని వారు కోరా రు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్ర మణి దేవి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిరుధాన్యాల వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ ఒంటుబు ప్రియాంక. జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు ఒంటూబు శ్యా ముల్, వైసిపి మండల అధ్యక్షులు జమ్మల కొండబాబు, స్థానిక సర్పంచ్ కంబిడి సరోజనీ, సోషల్ మీడియా కన్వీనర్ కే కోటిబాబు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ అధికారినీ బాలచంద్రా మణి దేవి, మర్రి సీతమ్మ, కే లక్ష్మమ్మ, స్థానిక నాయకులు కంబిడి జ్ఞాన ప్రకాష్ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర – ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు పోలీసుల అమర వీరుల దినోత్సవాన్ని పురస్క రించుకుని మండల కేంద్రంలో పనిచేస్తున్న స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కె .రవీంద్ర మాట్లాడుతూ మండలంలో తను నిర్వహిస్తున్న విధుల పట్ల గుర్తించి జిల్లా అధికారులు గుర్తించి పోలీసుల అమరుల దినోత్సవ నికి గుర్తించి నాకు ప్రశాంత పత్రం ఎంతో సంతోషం అని ఆయన అన్నారు నాఅంకితభావంతో విధులు నిర్వహిస్తున్నందుగాను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందని ఆయన అన్నారు,అల్లూరి జిల్లా కేంద్రంలో జరిగిన పోలీసుల అమరవీరుల దినోత్సవం లో ప్రశంస పత్రం అందుకోవడం విధి నిర్వహణలో ఇంకా అంకిత భావంతో విధి నిర్వహణ చేస్తానని ఆయన అన్నారు.

వాలీబాల్ క్రీడోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర – వి.ఆర్‌పురం : మండలంలోనికుంజ వారి గూడెం గ్రామం లో కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నాలుగు మండ లాల స్థాయి వాలీ బాల్ క్రీడోత్సవాలు శనివారం ఎంపీపీ కారం లక్ష్మి ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈసందర్భంగా, గాంధీ బాబు మాట్లాడుతూఆటలు క్రీడా నైపుణ్యాన్ని, పెంపొందించుకొనుటకు, మానసిక ఉల్లాసానికి, స్నేహం, మంచి తనానికి దోహద పడతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోయం చినబాబు, రాజకుమారు, ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర – అనందపురం : వెల్లంకి సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష ఆనందపురం మండల అభి వృద్ధి అధికారి అడపా లవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 200 మందికి తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచ రాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, డిహెచ్ఎంఓ జగదీశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, విన్నింటి వెంకట రమణ, కాకర వెంకటరమణ, పడాల రాము, ఆశ అంగన్వాడి కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గవరపాలెంలో డ్రైనేజీ పనులు పరిశీలించిన ముమ్మన

విశాలాంధ్ర – పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు చింతల అగ్రహారం నియర్ గవరపాలెం గ్రామంలో రైల్వే ట్రాక్ ప్రక్కన భూలోకమ్మ తల్లి గుడి నుండి 36 లక్షల జీవీఎంసీ నిధులుతో నిర్మిస్తున్న కాలువ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు శనివారం పరిశీలించారు. నాణ్యత పాటించి పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళ్ళ దేవీ వెంకట గంగాధర్, దాడి అర్జున్, పులమరశెట్టి లక్ష్మణ్,కాళ్ళ సురేష్,పెంటకోట శంకర్,బొడ్డేటి జగదీశ్,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్,బొడ్డు దేముడుబాబు, లావణ్య,మరియు 501 సచివాలయం శానిటేషన్ సెక్రటరీ పాత్రుడు, వాలంటీర్స్ పాల్గొన్నారు పరిశీలించారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

విశాలాంధ్ర – రాజవొమ్మంగి : పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జడ్డంగి పోలీస్ స్టేషన్ వద్ద ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన సతీష్ చిత్రపటానికి నివాళి అర్పించారు, అనంతరం స్టేషన్ నుండి సెంటర్ వరకు అమర వీరులు వర్ధిల్లాలి అంటూ ర్యాలీ చేపట్టి, సెంటర్లో మానవ హారముగా ఏర్పడి విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల కోసం మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ ఐ ఎమ్ ఎస్ ఎన్ రాజు, ఏపీఎస్పీ ఓసి కె.దాస్, ఆర్ ఎస్ ఐ వై.గోవింద్, రైటర్ కిషోర్జ, డ్డంగి సర్పంచ్ మురళి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

విశాలాంధ్ర – చీడికాడ : దసరాఉత్సవాల్లో భా గంగా మండల కేంద్రం లోని దుర్గాదేవి సేవ సంఘ ఆధ్వ ర్యంలో శనివారం భారీ అన్న సమా రాధన నిర్వహించారు. ఈ సమాధానకు తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ నాయకులు పైలా ప్రసాదరావు అరువేల రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్స్ లర్ ముర్రు ముత్యాలనాయుడు గండి ముసలినాయుడు పోతల రమణమ్మ బొడ్డు శ్రీను కామిరెడ్డి ఏరుకునాయుడు బోడ్డకాయలు కృష్ణ నడుపులి నాగరాజు బొడ్డు దుర్గా ప్రతాప్ మహేష్ ఇమంది ఈశ్వరరావు ఎం నాగభూషణం దొగ్గ బలరాం తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు : దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా శని వారం మండల కేంద్రంలో శ్రీదేవి మోద హరిహరపుత్ర మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో జిసిసి గోదాము వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్య క్రమానికి అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు వర్తకులు ఉద్యోగులు జిసిసి కళాసులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు మరలా ఇదే విధంగా సోమవారం భారీ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని భక్తులు ప్రజలు ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సమరెడ్డి లాలి బాబు కార్యదర్శి మండి కిషోర్ పాంగి సింహాచలం మోటార్ యూనియన్ అధ్యక్షుడు చెంద నీలయ్య చెంద చిట్టి బాబు సమరెడ్డి పూర్ణయ్య నాగులపల్లి అంజిబాబు వైకాపా సీనియర్ నాయకులు గంపరాయి సూరయ్య కిముడు సంజీవ్ బాబు రాజు వలాసి నాగేష్ రాంబాబు కమిటీ సభ్యులు మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

స్టార్టప్ కంపెనీకి ఆరుగురు బెహరా విద్యార్థులు

విశాలాంధ్ర – గోపాలపట్నం : అయాన్‌ఇంక్స్ క్యాంపస్ ఇంట ర్వ్యూలో ఎంపిక బెహరా విద్యా సంస్థలలో కంప్యూటర్ సైన్స్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులకు అదిక వేతనంతో కూడిన ఉద్యోగాలు వరించాయి. గత భుదవారం నరవ బెహరా విద్యా సంస్థల ప్రాంగణంలో స్టార్టప్ కంపెనీకి చెందిన ప్రతినిధులు కంప్యూటర్ సైన్స్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ప్రాంగణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలో భాగంగా శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసి ట్రైనింగ్ అనంతరం 3.6 వేతనం గల ప్యాకేజీతో నియామక పత్రాలు ఇవనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. అనంతరం ఆరుగురు విద్యార్థులను బెహరా విద్యా సంస్థల ఎండీ డా. బెహరా చైతన్య ఆరుగురు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అయాన్‌ఇంక్స్ హెచ్ ఆర్ శ్రవణ్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాలాంధ్ర – కూర్మన్న పాలెం : జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల తిరుమలా నగర్ సచివాలయం పరిధిలో 250 మందికి వైద్య సేవలు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాన్ని ప్రారంభించారు.తిరుమల నగర్ సచివాలయం పరిధిలోని 250 మందికి స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష తో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.సేవ చేసే ఆ అవకాశం రావడం పూర్వజన్మ సుకృతమని, మానవ సేవా మాధవ సేవ గా అధికారులు, వైద్య సిబ్బంది ప్రజలకు నిండు మనసుతో వైద్య సేవలు అందించాలని అన్నారు ప్రతి గడపకు ఉచితంగా వైద్య సేవలు అందజేయడం ద్వారా, ఆరోగ్యాన్ని ప్రజలందరీ హక్కుగ మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డిలి గారికే దక్కుతుందని అన్నారు.రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ముజ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ శిభిరంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో, ఉచితంగా వైద్య సేవలు తో పాటు ఉచితంగా మందులు ఇస్తారని అన్నారు.

అవసర మైన వారిని పెద్ద ఆసు పత్రులకు రిఫర్ చేసి, ఉచితంగా ప్రభుత్వమే శస్త్ర చికత్సలు చేయిస్తుందని అన్నారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరం ఈ నెల 21 వరకు కొంసాగు తుందనని, ఈ అవ కాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. టోకెన్స్ లేనివారు కూడ నేరుగా శిభిరానికి వచ్చి వైద్య సేవలు పొందవచ్చని అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏ.యన్.యం లు, ఆశ వర్కర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులుకు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్య క్రమంలో జోన్ -6 జోనల్ కమీసినర్ పొందూరి సింహాచలం, ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్,87 వార్డు ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్య దర్శి, వై.యస్.ఆర్.సి.పీ కోమటి శ్రీనివాస రావు మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్ , కోమటి రమాదేవి, జగ్రిపోతుల ఈశ్వరావు, బోండా గోవింద రాజులు, ఆదారి శ్రీనివాస్, గాలి రమణమ్మ, రేయి జగదీశ్ రెడ్డి, బొడ్డు సుమంత్ కాంద్రేగుల మనోహర్, వైద్య సిబ్బంది మెడికల్ డాక్టర్ శివయ్య, స్వరూప, దొరబాబు, గోపి, స్పెషలిస్ట్ డాక్టర్స్, సచివాలయం సిబ్బంది, ద్వాక్రా ఆర్.పీ లు, ఏ.యన్.యం లు, ఆశ వర్కర్స్, వాలంటీర్లు, గృహ సారధులు, తిరుమల్ నగర్ సచివాలయం పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

యువతకు బంగారు భవిష్యత్తును అందించిన చంద్రబాబును జైలు పాలు చేయడం తగదు

తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

విశాలాంధ్ర – చింతపల్లి : నైపుణ్యాభివృద్ధి శిక్షణతో యువతకు బంగారు భవిష్యత్తును అందించిన తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టు చేసి ఇబ్బంది పెడుతుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో కిటుముల పంచాయతీ పలడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పలడ గ్రామంలో చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి నైపుణ్యా భివృద్ధిలో శిక్షణ ఇప్పించి భవిష్యత్తుకు భద్రత కల్పించిన చంద్రబాబు నాయుడును వైకాపా ప్రభుత్వం కక్షపూరిత ధోరణి, నిరాధారమైన ఆరోపణలతో అరెస్టు చేసి రిమాండ్ ఖైదీగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. చంద్రబాబు బయట ఉంటే రాబోవు ఎన్నికలలో వైకాపాకు ఓటమి తప్పదని గ్రహించి కుట్రపూరితంగా ఆయనపై కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, పార్టీ నాయకులు పొత్తూరు రాంబాబు, లింగమూర్తి, బంగారయ్య, చిన్నాలు దొర, వనము శాంతి, సంజీవరావు, రాంబాబు, పంతులు బాబు, నరసయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

మాతృభాష వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను

విశాలాంధ్ర – చింతపల్లి : మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి మాకు న్యాయం చేయండి అంటూ మాతృభాష వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగి శ్రీను ఆధ్వర్యంలో మాతృభాష వాలంటీర్లు శుక్రవారం చింతపల్లిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, అదేవిధంగా వైకాపా ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, డీఈవో మరియు ఎంఈఓ లకు వినతి పత్రాలు సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పది రోజులలో మళ్లీ ఒకసారి తనను కలవాలని సూచించడం జరిగిందని, వినతి పత్రాలలో వివరించిన సమస్యలు మాతృభాష విద్యా వాలంటీర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఫిబ్రవరి కు మాత్రమే ఇచ్చిన రెన్యువల్ ను మార్చి, ఏప్రిల్ నెలలో కూడా కొనసాగించే విధంగా చూడాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయి వేతనాలు కూడా వెంటనే చెల్లించాలని, అదే క్రమంలో ప్రత్యేక స్థానిక బాష కలిగిన చోట నూతనంగా ఆ మాతృభాష విద్యా వాలంటీర్లను నియమించాలని, పాఠశాలలు తెరిచిన నాటి నుంచే తమను విధులలోకి తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మాతృభాష విద్యా వాలంటీర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, మండల అధ్యక్షుడు ఎం బాబ్జి, ఉపాధ్యక్షుడు కే చిరంజీవి, కార్యదర్శి డి రాజబాబు, కోశాధికారి జి. మహేష్, సంతోష్, జి.బాస్, లింగు బాబు, లక్ష్మి, ఝాన్సీ, రమ, వీర్రాజు, కే.బాలరాజు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ పోరాట పటిమను మననం చేసుకోవాలి

మాణిక్యం సమరెడ్డి

విశాలాంధ్ర – జీమాడుగుల : ఆదివాసీ స్వయంపాలన నినాద సృష్టికర్త కొమరం భీమ్ 122 వ జయంతిని పురస్కరించుకొని ఆయన పోరాట పటిమను మననం చేసుకోవల్సిన అవసరం ప్రతి ఆదివాసీ బిడ్డపై ఉన్నాధని దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సమరెడ్డి మాణిక్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్...జంగిల్..జమీన్ నినాద కర్త, ఆదివాసీ స్వయంపాలన పోరాటాల పతాకా! ఆదివాసీ రాజ్యసాదన ఆయుధం!జల్...జంగిల్..జమీన్ తిరుగుబాటు రూపం! తిల్కమాంజీ., బిర్సా ముండా ఉద్యమాల వాం సుడు కొమరం భీమేనని అన్నారు.ఆదివాసీ ఉనికి కోసం నైజం నవాబులను అడలెత్తించి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటం చేసి "మా భూమిపై మాదే అధికారమే "నినాదాన్ని పూరించిన సమర శంఖం కొమరంభీమ్ అని అంతే కాకుండా బాబేఝరి పన్నెండు గ్రామాల ఆదివాసీ రాజ్యం కోసం నిరంకుశ నిజాం ఆషఫ్ జాహీ రాజరికం పై యుద్ధం!జోడేఘాట్ కొండల ఆదివాసీ సమరం!ఆదివాసీ త్యాగవీరుడు కొమరం భీం అని గుర్తుచేశారు.ఇంతటి అమరత్వం, త్యాగంతో కూడిన పోరాటయోధుని చరిత్రను ఆదివాసీ సమరయోధులస్ఫూర్తిని,వారసత్వాన్ని,విశ్వజనీన కాకుండా, వెలుగులోకి రానీయకుండా చేసినా, చేస్తున్నా భారత పాలకుల చారిత్రక కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరముందని అన్నారు. నేడూ దేశంలోను,రాష్ట్రంలోను ఆదివాసుల ఉద్యమాలను, ఉద్యమ వీరులను ..వారీ మహోన్నత ఆశయాలనూ ..త్యాగాలను.. ప్రాంతాలవారీగా,ఉపతెగల వారీగా విభజన చేయాలని ,సంకుచితంగా మార్చాలని, వాటి కీర్తిని, చరిత్రనూ తుడిచేయాలని కుట్రలు చేస్తున్న దివాళాకోరు దగుల్బాజీ మేధావుల, స్వార్థపూరిత రాజకీయ నాయకుల కుతం త్రాలను బట్టబయలు చేయాల్సిన అవసరముందని ! భారత అన్నారు. ఆదివాసీ స్వయంపాలన ఉద్యమాలకు జోడేఘాట్ యుద్ధం ఒక ముందడుగని వీటన్నిటికీ కొమరం భీమ్ ఒక ప్రతీకని నేటి యువతకు ఒకస్ఫూర్తిని అన్నారు.

సమాధి స్థలం, కమ్యూనిటీ హాలు లేక క్రైస్తవులు ఇబ్బందులు

విశాలాంధ్ర – రాజవొమ్మంగి : రాజవొమ్మంగి గ్రామములో ఉన్న క్రైస్తవ సంఘాల నాయకులు, పాస్టర్లు, సువార్తికులు స్థానిక లైట్ హౌస్ ఐబిసి మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిషప్ ఎం. చంటిబాబు మాట్లాడుతూ మనకు ఆహారం ఎంత ప్రాముఖ్యమో అంతకంటే ప్రాముఖ్య మైనది సమాధుల స్థలమని అలాగే ఆత్మీయ జీవితం మంచిగా నడిపించు కోవడని కమ్యూనిటీ హాలు అవసరమని తెలిపారు. బ్రదర్ బి.ప్రేమభూషణం మాటాడుతూ రాజవొమ్మంగి గ్రామములో ఉన్న క్రైస్తవులు అందరూ కలసి సమాధుల స్థలం మరియు కమ్యూనిటీ హాలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలియజేసిరి, ఈ సమావేశంలో స్థానిక క్రైస్తవ నాయకులు బిషప్ ఎం చంటిబాబు,రెవ మోషే రాజు, బ్రదర్ బి ప్రేమ భూషణం, రెవ జోసెఫ్ రాజు,రెవ ఇశ్రాయెల్,పాస్టర్ డి ఇమ్మానియల్, బ్రదర్ జాన్ వెస్లీ, పాస్టర్ డి పెద్ద రూబెన్, పాస్టర్ ఎం.బాబురావు, పాస్టర్ జెక్కరయ్య, పాస్టర్ సంజీవరావు,పాస్టర్ పాల్ ప్రసాద్, పాస్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

ముస్లిమ్ స్మశాన వాటిక (కబరస్తాన్) కు ప్రహరీకి నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర – చింతపల్లి : ముస్లింల స్మశాన వాటిక (కబరస్తాన్) రక్షణకై ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను ముస్లిం లు కోరారు. శుక్రవారం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మంది రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమంలో ముస్లింలు తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. స్మశాన వాటిక (కభరస్థాన్) కు ప్రహరీ లేకపోవడంతో ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని, తమకు సంబంధించిన స్మశాన వాటిక (కభరస్థాన్) రక్షణ కోసం ప్రహరీ నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేయాలని ముస్లింలు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, హజరత్ ఇమామ్ వల్లి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూర్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, అహ్మద్ దర్గా, సత్తార్, వల్లి, రఫీ, మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర – పరవాడ : దుర్గా దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పరవాడ బొంకులదిబ్బ వీదిలో శనివారం భారీ అన్న సమారాదన కార్యక్రమాన్ని నిర్వ హించారు. బొంకుల దిబ్బ యూత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారం భించారు. ముందుగా దుర్గాదేవిని దర్శించుకొని ఎమ్మెల్యే తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, నాయకులు పైల పైడం నాయుడు, పైల వెంకటరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా రూ.21.92 కోట్లతో కేజీహెచ్‌లో అభివృద్ధి పనులు

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని
ఏఎంసీ వందేళ్ల వేడుకకు చిహ్నంగా
మంత్రి పైలాన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. దానిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో వెయ్యి వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదల ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించేందుకు గాను విశాఖపట్టణం కేజీహెచ్‌లోని సుమారు రూ.21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కార్డియాలజీ విభాగంలో రూ.24 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆధునీకీకరించిన ఐసీసీయు, ఎంసీయూ యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి ఎం.ఆర్.ఐ., సిటీ స్కానింగ్ సెంటర్ వరకు కాలినడక చేరుకున్న మంత్రి రూ.11.25 కోట్లతో ఏర్పాటు చేసిన ఎం.ఆర్.ఐ., రూ.3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సిటీ స్కానింగ్ యూనిట్లను ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం రూ.2.38 కోట్లతో సమకూర్చిన ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుంచి స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. రూ.1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. ఎం.ఆర్.ఐ., సిటీ స్కానింగ్ కేంద్రంలో మరొక రూ.7 లక్షలతో వివిధ పనులు చేపట్టారు. అలాగే రూ.2.65 కోట్లతో సమకూర్చిన సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద బృందం చిత్రం దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోందని దానిలో భాగంగా ఎన్నో సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో రూ.16 వేల కోట్లకు పైగా వైద్య రంగానికి కేటాయించామని గుర్తు చేశారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని అందులో ఐదింటిని ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చామని, మిగిలిన వాటిని దశల వారీగా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకంలో 1,059 ఉన్న సేవలను 3,257కి పెంచామని గుర్తు చేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వైద్య పరమైన వివరాలను సేకరించటంతో పాటు క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. . ఉత్తరాంధ్ర జిల్లాల పేద ప్రజలకు మెరుగైన, మరింత నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు అవిరళ కృషి చేస్తున్నామని, దానిలో భాగంగానే ఈ రోజు వివిధ రకాల నిధులు రూ.21.92 కోట్లు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేశామని, ఎం.ఆర్.ఐ., సిటీ స్కానింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 90 శాతం మందికి సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు రూ.250 కోట్లు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, డీఈ మన్మథరావు, డీసీహెచ్ఎస్ రమేశ్ కిశోర్, డీఎం హెచ్‌వో జగదీశ్వరరావు, వైద్యాధికారులు, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పులగాలిపాలెంలో జగనన్న సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు పులగాలి పాలెంలో శనివారం జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొని ఆ ప్రాంత ప్రజలకు పలు రకాల వైద్య సేవలు అందించారు. పౌష్టికాహారం, ఆహార నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 97వ వార్డు పార్టీ అధ్యక్షుడు మెంట్ మహేష్ వైద్య శిబిరంలో పాల్గొని అక్కడ ప్రజలకు అందుతున్న సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలతో మాట్లాడి వైద్య శిబిరంలో సేవలను ఆరా తీశారు. వైద్య శిబిరంలో స్వయంగా తనిఖీలు చేయించుకుని ప్రజలకు భరోసా కల్పించారు. ఆయన వెంట వైసిపి బంగారు నాయుడు, కిల్లిఅప్పారావు, హేమంత్, కిల్లి దేముడు, రాజు, నరేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రైతు భరోసా కేంద్రాల్లో దాన్యం కొలుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమర్ తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డివిఎ ప్రసాద్ రాజు తో కలసి డిఆర్ఓ కె.మోహన్ కుమార్ జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓకే మోహన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం అమ్మకాలలో ఏవిధమైన తేడా రాకుండా రైతులకు ఉత్పత్తులు,అమ్మకాలుపై అవగాహన పెంచడం జరుగుతోందన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగు తోందన్నారు. రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేలా రైతు భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టం కలగకుండా, అదే విధంగా పూత దశలో పంట దెబ్బ తినకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అప్పలస్వామి, జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ కే మన్మధరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ , ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి బి పాండురంగ, డి.యం మార్క్ ఫెడ్ కే రమేష్, ఏపీ సీడ్స్ కే నాగ సాయిబాబు, ఏడి మార్కెటింగ్ ఎస్ కే యాసిన్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని పట్టణంలోని దురా కాలనీలోని దుర్గమ్మ గుడిలో టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమాకుమారి ఆధ్వర్యంలో మహిళలు పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లావేటి లక్ష్మి, హైమ, మంగ, అనంత, చంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జికేవీధి : జికేవీధి టిఎన్ఎస్ఫ్ ఆధ్వర్యంలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలంటూ మేము సైతం బాబు కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ఒరిస్సాలో ఒలేకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి పలువురు ఓలేక్ భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - మల్కాపురం : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వార్డుల్లో ఏర్పాటు చేసిన దేవి విగ్రహాలను శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆదారికుమార్ అన్నారు. 59 వ వార్డు గాజువాక డిపో దగ్గర విజయదుర్గ అమ్మవారి ఆలయం ఎక్స్ సర్వీస్ మ్యాన్ కాలనీలో విజయదుర్గ మల్లేశ్వర స్వామి ఆలయం లో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదం అందజేశారు. 61వ వార్డు వెంకన్నపాలెంలో యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు. 60 వ వార్డు శ్రీహరిపురంలో దుర్గమాంబ కుంచమాంబ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. 63వ వార్డు క్రాంతి నగర్ లో సైనింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. 58వ వార్డులో పిలక వాణిపాలెంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అదేవిధంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 62వ వార్డు త్రినాధపురంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జిలు, నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం జిల్లా తీర ప్రాంత గ్రామాలలో తర తరాల నుంచి నివసిస్తున్న మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలని వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డికి ఆయన నివాసంలో శనివారం మత్స్యకారులు విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్రంపై చేపల వేట చేసుకుంటూ జీవిస్తున్న మత్స్యకారులు 90% నిరక్షరాస్యులు, రాజకీయంగా, విద్యాపరంగా సంఘం లో చాలా వెనుకబడి ఉన్నారని, స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరములు కావస్తున్న వీళ్ళ జీవన పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. సమాజానికి దూరంగా తీర ప్రాంతాలలో జీవిస్తున్నందున, ఆధునిక సమాజంలో వస్తున్న అభివృద్ధికి, మార్పుకి అనుగుణంగా వీరు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మత్స కార నాయుకులు కుక్కల నాగరాజు, కొమర అప్పలరాజు, భాస్కర్,దేశియ్యా పాల్గొన్నారు

వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని

విశాలాంధ్ర - పెదబయలు : వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని మండల నాయకులు కార్య కర్తలకు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వినయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలు సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమైందని ఉన్నారు అరకు నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గొన నాలుగేళ్ల పాలనలో చూపించారన్నారు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ కేంద్రాలకు మండల స్థాయి అధికారులకు వెళ్ళని గ్రామాల్లో నేడు అరకు ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని సర్వతా పరిష్కారంగా అభివృద్ధి పనులు జరుగుతుందన్నారు స్వాతంత్రం వచ్చిన నుంచి రోడ్డు సదుపాయానికి నోచుకోని పెదబయలు మండలంలో అతి మారుమూల జామిగూడ గిన్నెలకోట ఇంజరి కుంతుర్ల వనబంగి పంచాయతీలకు తారు రోడ్డు సదుపాయం కల్పించిన ఘనత సీఎం జగన్‌తోనే సాధ్యమైందన్నారు. రోడ్డుతో పాటు గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వనల్బా సన్యాసిరావు రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లంగి ఉమామహేశ్వరరావు జడ్పిటిసి కూడా బొంజు బాబు వైస్ ఎంపీపీ కొర్ర రాజు బాబు మండల పార్టీ అధ్యక్షుడు వంతల ఆనందరావు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాంతారి సురేష్ కుమార్ మండల కన్వీనర్ గంపరాయ అజయ్ కుమార్ పాంగి సింహాచలం కొంటా సూర్యనారాయణ సికరి సర్పంచ్ కృష్ణారావు గంపరాయి వెంకయ్య కనకరాజు అనంతరావు అప్పారావు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులుగా చందక గౌరి నాయుడు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - గొలుగొండ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం లో స్థానిక అల్లూరి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల మీటింగ్లో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అటువంటి పార్టీలో జాయిన్ అయిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలపడం జరిగినది. అనంతరం గొలుగొండ మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న చందక గౌరి నాయుడు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ మన బిజెపి పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అలాగే ఒకప్పటి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అయితే ఇప్పుడు మన్యం వీరుడు స్వర్గీయ లోకల్ గాంధీ గారు అని ,వారు కలలు కన్నా ఆశయాలు నెరవేరుస్తానని 24/7 నా వంతు కృషి చేస్తానని సభాముఖంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి నర్సీపట్నం ఇంచార్జ్ వర్మ బిజెపి జిల్లా విస్తారక్ లక్ష్మణ్.. నర్సీపట్నం అసెంబ్లీ కన్వీనర్ తమరాన ఎర్రం నాయుడు.. అసెంబ్లీ సంయోజక్ అడిగర్ల సతీష్. మండల అధ్యక్షులు బోలెం శివ నాతవరం మండల అధ్యక్షులు లాలం వెంకటరమణ. కార్యదర్శి స్వప్న కుమారి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు. కొయ్యూరు మండల ప్రెసిడెంట్ మురుకుర్తి అప్పారావు.. వేముల చంద్రరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ద డిజిటల్ ఎరా పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ రచించిన 'అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ది డిజిటల్ ఎరా' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, ఏయూ పూర్వ పాలక మండలి సభ్యులు యేసుపాదం, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీలు సంయుక్తంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి సాంకేతికతకు అనుసంధానంగా సామాజిక సమస్యలకు ఏ విధంగా పరిష్కారాలను చూపుతున్నాయి అనే అంశాలను ఈ పుస్తకంలో రచయిత అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. మెత్తం పుస్తకాన్ని 20 చాప్టర్స్‌గా తీర్చిదిద్దామని, అంబేద్కర్ ఆలోచనలు, నేటి సాంకేతిక యుగంలో అంబేద్కర్ ప్రాధాన్యత, అంబేద్కర్ దృక్కోణంలో డిజిటల్ ఎరాలో సామాజిక న్యాయం, సమానత్వం, ఏక్సస్ టు ఇన్ఫర్మేషన్ అండ్ నాలెడ్జ్ ఇన్ ద డిజిటల్ ఏజ్ అంబేద్కర్ విజన్, తదితర అంశాలను వివరించారు. కార్య క్రమంలో డీన్‌లు ఆచార్య కె.బసవయ్య, జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రస్తుత తరానికి చేరువ చేసే విధంగా వర్తమాన అంశాలపై పుస్తకాన్ని రచించిన ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ని అతిథులు అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన దే విజయం : జనసేన నేతలు రమేష్‌బాబు, తాతారావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సీఎం జగన్ మోహన్ రెడ్డి త్వరలో విశాఖ వస్తాను అని చెప్పడంతో ఎంపి, ఎమ్మేల్యే వెంచర్లు కి రోడ్లు వేస్తున్నారు అని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ నేత కోన తాతారావు పేర్కొన్నారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజలు వైసీపీ సర్కార్ నుంచి ఎప్పుడు విముక్తి అంటూ ఎదురు చూస్తున్నారు అని వివరించారు. విశాఖ జిల్లాలో ప్రజలు జన సేన వైపు చూస్తున్నారు. పార్టీ నీ ప్రజల చెంతకు తీసుకు వెళ్లేలా ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా పంచ కర్ల రమేష్ బాబు నీ నియమించారు అని గుర్తు చేశారు. పార్టీ మరింత బలపడేందుకు దోహదం చేస్తుంది అన్నారు. టీడీపీ, జన సేన విశాఖలో మొత్తం 15 అసెంబ్లీ సీట్లు గెలుస్తాం అని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచ కర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాను అన్నారు. గత అనుభవం తో పార్టీ బలోపేతం చేస్తా అన్నారు. ఆస్తుల సంపాదనకు మాత్రమే రాజకీయాల్లోకి వస్తారు. పవన్ కల్యాణ్ మాత్రం వున్న ఆస్తులు వదులు కుని మరి రాజకీయాల్లోకి వచ్చారు అన్నారు. అందరి సలహాలు సూచనలు తీసుకునే ముందుకు వెళతాను అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలన చేస్తున్నారు అని మండి పడ్డారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు తాయిలాలు తో ఓట్లు వేయించుకోవాలి అని చూస్తున్నారు అని ఆరోపించారు. సాగు, తాగు నీటి ప్రాజెక్టుల ఊసే ఎత్తడం లేదు. రాజధాని లేని రాష్ట్రంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిరుద్యోగం తాండవిస్తుంది అని ఎద్దేవా చేశారు. రూ.లక్షల కోట్ల అప్పుతో పరిపాలన సాగుతుంది అన్నారు. ప్రతి పక్షాలు యాత్రలు చేస్తుంటే ప్రజల దృష్టి మళ్లించడానికి మాత్రమే చంద్ర బాబు నాయుడు అరెస్ట్ చేయించారు. కోడి కత్తి కేసు దర్యాప్తు మాత్రం తేలడం లేదు అన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఓటర్లను చైతన్య పరుస్తాము నిజాయితీ గల పరిపాలన అందిస్తాము. ప్రభుత్వ వైఫల్యాలు పై పోరాటం చేస్తామని అన్నారు. తప్పులు ఎత్తి చూపే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు అని విచారం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో జన సేన నాయకులు రాజు, పీతల మూర్తి యాదవ్ కూడా పాల్గొన్నారు.

మన్యంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తల శ్రీరామ్ ఆ పార్టీ చర్చించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఏపీసిసి డెలిగేట్స్ కంకిపాటి వీరన్న పడాల్, కొర్ర సూరిబాబు లు అన్నారు. శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలసిన వారు ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఆయనతో చర్చించారు. ఏజెన్సీ సమస్యలపై అవగాహన పెంపొందించుకొని, ఆ సమస్యల పరిష్కారానికి స్థానిక నాయకులతో కలిసి గిరిజన గ్రామాలలో తరచుగా పర్యటనలు చేసి ఈ ప్రాంత ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రజా ఉద్యమం చేపట్టాలని కోరారు. మన్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత కల్పించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయనను వారు కోరారు.

మీడియా చిత్తశుద్ధితో పనిచేయాలి. వాస్తవాలను వెలికి తీయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - హుకుంపేట : స్థానిక మీడియాపై బెదిరింపులకు వ్యక్తిగత దాడులకు పాల్పడితే చర్యలు తప్ప వని మీడియా స్వేచ్ఛను హరించడం తగదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమా ర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక గిరిజన పాత్రికేయుల బృందం మీడి యాపై కొంతమంది ఇసుక అక్రమా ర్కులు దాడులు, అక్రమ కేసులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని, వార్తా కథనాలను వాస్తవాలను ప్రచు రితం చేస్తే కొంతమంది అక్రమార్కు లు బెదిరింపులు చేస్తున్నారని కలె క్టర్ కు ఫిర్యాదు చేసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మీడి యా స్వేచ్ఛను హరించడం తగదని వారిపై భౌతిక దాడులు బెదిరింపు లు చేసిన వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అంతేకా కుండా మీడియా స్వేచ్ఛగా వాస్తవా లను అక్రమాలను అవినీతిని ఆధా రాలతో ప్రచురితం చేసి ప్రజలకు చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. మీడియా సోదరులు జాగ్రత్త వహించి అక్రమాలకు, అవినీ తికి, పాల్పడవద్దని హెచ్చరించారు. నిజాయితీగా వాస్తవాలను వార్తా కథనాలలో ప్రచురితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా నిలవాల ని కోరారు. మీడియాపై ఎటువంటి బెదిరింపులకు భౌతిక దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు సూర్యారావు, పాడేరు మండల అధ్యక్షులు రాజారావు, డివిజన్ కార్యవర్గ సభ్యులు మత్స్యలింగంరాజు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల కోసం అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలు సేకరించండి

హౌసింగ్ ఏ.ఈ టి.నాగేశ్వరరావు

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలో గల 24 గ్రామ పంచాయతీలలో జగనన్న కొత్త ఇళ్ల కోసం ప్రతి క్లస్టర్ నుండి అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని, అర్హత కలిగి ఇంకా నమోదు చేసుకొని వారు వారి పరిధిలో గల సచివాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్ లను కలిసి వాళ్ళ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏ.ఈటి. నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఏఈ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయా క్లస్టర్ పరిధిలో సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్స్ ఇప్పటి వరకు ఎవరికైతే రిజిస్ట్రేషన్ కొరకు ఇచ్చారో వాళ్ళకు సంబంధించిన డాక్యుమెంట్స్ కలెక్ట్ చేయాలని కోరారు.అలాగే అన్ని వివరాలు క్లియర్ గా ఉన్న జిరాక్స్ కాపీలు మాత్రమే కలెక్ట్ చేయాలని ఇంజనీర్ అసిస్టెంట్ లకు సూచించారు. ప్రతి లబ్ధిదారుల నుండి తప్పనిసరిగా భర్త, భార్య ఆధార్ కార్డు,భర్త,భార్య బ్యాంక్ అకౌంట్, పాత రేషన్ కార్డు (కచ్చితంగా ఉండాలి),రైస్ కార్డు(కచ్చితంగా ఉండాలి), ఉపాధి హామీ జాబ్ కార్డు, ఎల్పీసీ పట్టా, మొబైల్ నంబర్, ఎల్పిసి పట్టాలు లేని యెడల ఆదార్ కార్డు జెరాక్స్ వెనకాల వారు కట్ట బోయే ఇల్లు తాలుక తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిక్కులో ఉన్నాయో అనేది వ్రాసి పెట్టాలని సూచించారు, పైన తెలిపిన అన్నిరకాల జెరాక్స్ కాపీలు అర్జెంటుగా మండల హౌసింగ్ కార్యాల యానికి అందించాలని కోరారు.

గంజాయి సాగు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - పెదబయలు : గిరిజనులు చట్టవరుద్ధమైన గంజాయి సాగు చేయకూడదని ఇతర సాంప్రదాయ పంటలు పండించుకుని జీవనం సాగించాలని స్థానిక ఎస్సై పి.మనోజ్ కుమార్ ప్రజలకు వివరించారు గత నాలుగు రోజులుగా పెద బయలు మండలంలో గల మావోయిస్టు ప్రభవిత గ్రామలైన గున్న లోవ్వ, గదిగుంట, సుజారి, బొరికి పనస, గ్రామాలలో గ్రామ సందర్శన చేసి, గంజాయి పంట పండించటం గాని, రవాణా చేయడం గాని, అమ్మడంగాని చేయవద్దని, దానికి బదులుగా ఇతర సంప్రదాయ పంటలు పండించుకొని జీవనం సాగించాలని, మరియు ఆన్లైన్ లో జరుగుతున్న మోసల గురించి అవగాహన కల్పించారు, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి, ఒక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే మావోయిస్టులకు గ్రామాలలో ఆసరాలు కల్పించడం, వారికి సహకరించడం వంటి పనులకు దూరంగా వుండాలని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. అదే క్రమంలో గ్రామంలో, వైరల్ జ్వరాలకు సంబంధించిన మెడిసిన్స్, వాలీబాల్ కిట్లు చిన్నపిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

డొంకరాయి లో అమరులైన పోలీసులకు ఘన నివాళులు

విశాలాంధ్ర - చింతూరు : డొంకరాయి గ్రామంలో ఎస్సై శివ కుమార్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు ఘనంగా నివాళు ర్పించారు. ఈ సందర్భంగా ఎఫ్/42 సి.ఆర్.పి.ఎఫ్ కంపెనీ పోలీసులు, స్టేషన్ సిబ్బంది పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ పోలీస్ స్టేషన్ నుండి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డొంకరాయి గ్రామ సెంటర్ లో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ పగలు రాత్రి ఎండా వాన లెక్కచేయకుండా ఒక్క పోలీసులు మాత్రమే దేశ భద్రత కోసం, దేశ ప్రజల కోసం విధి నిర్వహణ చేస్తున్నారని అన్నారు. ప్రజల భద్రత కోసం, దేశాన్ని కాపాడటం కోసం ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారనీ, ప్రాణాలర్పించిన అలాంటి పోలీసు యోధులను, వారి పోరాట పటిమను గుర్తుచేసుకుని, వారిని స్మరించుకునే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానస్టేబుల్ కళ్యాణ్, కానిస్టేబుల్స్ శ్రీను, నరేష్, సుధాకర్, పోసియ్య, ఎఫ్ /42 సి.ఆర్.పి.ఎఫ్ కంపెనీ సిబ్బందితో పాటూ గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను కలిసిన రాయపురెడ్డి కృష్ణ

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు రాయపురెడ్డి కృష్ణ శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో గల సమస్యల గురించి, అలాగే పార్టీ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో చేయవలిసిన కార్యక్రమాల కోసం చర్చించారు. అలాగే ఇటీవల ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులుగా పంచకర్ల రమేష్ బాబుని నియమించడం ద్వారా నియోజకవర్గంలో ఉన్న జన సైనికులందరిలో నూతన ఉత్తేజం వచ్చిందని, అదే విధంగా మాడుగుల నియోజకవర్గంలో అన్ని కమిటీలు వేసి నియోజకవర్గాన్ని మరింతగా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా రాయపురెడ్డి కృష్ణ ప్రారంభించిన అంబులెన్స్ సేవలు గురించి పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గంలో అందరూ కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేసుకోవాలని, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

దుర్గమ్మ ఆలయంలో భారీ అన్న సంతర్పణ

విశాలాంధ్ర - కొయ్యూరు : దేవి శరన్నవరాత్రి మహొత్సవాల సందర్భంగా కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద అనిశెట్టి చిరంజీవి కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. కొయ్యూరు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త స్వర్గీయ అనిశెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం అతని కుమారులు అనిశెట్టి వీర వెంకట సత్యనారాయణ చిరంజీవి నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో దుర్గమ్మ ఆలయం వద్ద దేవీ నవరాత్రుల సందర్భంగా విశేష అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొయ్యూరు మంప ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ హాజరై అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 2000 మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఏటా అమ్మవారి సన్నిధితో పాటు కోవిడ్ సమయంలో సైతం విశేషంగా సేవలందించిన చిరంజీవిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబీకులు అమరావతి శ్రీ లక్ష్మీ, దేవి కొయ్యూరు రాజేంద్రపాలెం సర్పంచ్లు బాలరాజు సింహాచలం తదితరులతో పాటు స్థానిక పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.